# అమ్మ

| | | | |
|---|---|---|---|
| పల్లవి : | అమ్మ ఒక వైపు | ... దేవతలంతా ఒక వైపు | ..2.. |
| | సరి తూచమంటే నేను | ... ఒరిగేను అమ్మ వైపు | ..2.. |
| | | | ..అమ్మ.. |
| చరణం: | ఈ బొమ్మ చూడర నాన్న | ... ఈ గుర్రమిక నీదన్నా | ..2.. |
| | తెగ మంకు తోచిన నాడు | ... దిగ లేదు అమ్మ మూపు | |
| | | ... దిగ లేదు అమ్మ మూపు | ..తెగ.. |
| | | | ..అమ్మ.. |
| చరణం: | రొదలలో మౌన పాఠంలా | ... వెతలలో జ్ఞాన పీఠంలా | ..2.. |
| | నా బాల్యమంతా తానై | ... నడిపింది అమ్మ రూపు | |
| | | ... నడిపింది అమ్మ రూపు | ..నా.. |
| | | | ..అమ్మ.. |
| చరణం: | చీకటికి చంద్ర బింబంలా | ... ఆకలికి పూర్ణ కుంభంలా | ..2.. |
| | నిలువెల్ల మమతల వెలుగై | ... నిలిచింది అమ్మ రూపు | |
| | | ... నిలిచింది అమ్మ రూపు | ..నిలు.. |
| | | | ..అమ్మ.. |
| చరణం: | మెరిసే ప్రభాత కిరణంలా | ... విరిసే వసంత కుసుమంలా | ..2.. |
| | పెరిగే మన బ్రతుకుల్లో | ... దొరికింది అమ్మ ప్రాపు | |
| | | ... దొరికింది అమ్మ ప్రాపు | ..పెరిగే.. |
| | | | ..అమ్మ.. |

రచన
డాక్టర్ సి.నారాయణ రెడ్డి గారు

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com